# ఎల్లో వియ్స్

## ఆర్. దమయంతి

ఎగిసే ప్రేమకయినా, పెరిగే ప్రేమకయినా పట్టే సమయం క్షణమే కావచ్చు. కానీ క్షణం సేపులో జరిగేదేదయినా నిలిచిపోయేది మాత్రం ఓ జీవిత కాలం.

*   *   *

మెరిసే మబ్బుకు కురిసే వాన చినుకుకు చివురు తొడిగే మొగ్గకు నదీలోయల ప్రవాహాలకు జలపాతాల పుట్టుకకు రీజన్ వుండొచ్చు. కాదంటే శోధించి కనుక్కోవచ్చు.

కానీ

చిత్రం

ఓ మనసులో అసంకల్పితంగా పుట్టే ప్రేమకు రీజనింగ్ చెప్పటం చాలా అసాధ్యం. ఎంత అసాధ్యం అంటే సముద్రంలో నడుచుకుంటూ వెళ్ళి ఆవలితీరం చేరటమంత అసాధ్యం.

ఇంత సాధ్యమయిన ప్రేమ ఎలా పుడ్తుంది?

పుట్టాలని పుట్టేది పెరగాలని పెరిగేది ప్రేమకాదు.

అసలు ప్రేమ అంటే 'కావాలి' అనే గట్టి వాంఛ. వదలని మోహం. విడవని వ్యామోహం. నిజమిదే అయినా దీంతో చిన్న ప్రాబ్లమ్ వుంది. ఓ పడుచు అబ్బాయి పైలా పచ్చీసులాంటి అమ్మాయితో 'నిన్ను నేను గాఢంగా వాంఛిస్తున్నా' అని అన్నాడే అనుకోండి వెంటనే చెప్పుతీసుకుని చెంపమీద కొస్తుంది. అదేభావాన్ని 'అయ్ లవ్ యూ సోమచ్' అనే మాటలో అంటే సిగ్గుగా తలొంచుకుని ముసిగా నవ్వుకుంటూ వస్తుంది. 'ఎక్కడికి'? అని అమాయకంగా అడగమోకండి. చివరికి జరిగే 'కార్యం' ఒకటే అయినా మొదలు పెట్టడంలో తేడా లేదూ?

చాలా మంది మగాళ్ళు ఈ డిఫరెన్స్ కనిపెట్టలేరు. బాలూలాగానే.

ఈ కథలో బాలూకూడా అంతే

దీపికని ఎప్పుడు ఎక్కడ ఎలా చూశాడో తెలీదు. చూసిన క్షణంనించి ఒకటే ఇదయిపోసాగాడు. ఆమెతో మాట్లాడ్డం మాట్లాడ్డమే 'అయ్ వాంట్ టు సీ యూ ఇన్ మై బెడ్ పర్మెనెంట్లీ ...'' అన్నాడు.

అంతే అతని చెంప పేలిపోయింది.

సప్త వర్ణాలు కలిసి వో రంగులా కన్పించిందతనికి.

క్షణం తర్వాత జరిగిందేమిటో గ్రహించాడు. కానీ తన పొరబాటు ఏమిటో తెలీక తన్నుకలాడిపోయాడు.

కావాలనేకునే దృఢమైన వాంఛకు మరో పేరే లవ్వని అతనికి అప్పటికింకా తెలీలేదు.

మనసూరుకోక

రెండేళ్ళు దీపిక వెంటపడ్డాడు.

ఛీ కొట్టింది.

ఓ ఏడాది ప్రాధేయ పడ్డాడు.

ఫో పొమ్మంది.

వద్దంటూంటే వెంటబడటం ఏమిటీ? ఆపేద్దామనే నిశ్చయానికొచ్చాడు.

రోజయినా గడవలేదు.

తమాషాగా క్షణం క్షణం ఆమే గుర్తొచ్చేది.

తలుపుకొచ్చినప్పుడల్లా గుండె బాధగా కొట్టుకునేది.

ఎదురయినట్టు కన్పించేది. ఎదలో కొచ్చి కూర్చునేది.

సిగరెట్ పీల్చినా సీసాలు లాగించినా నో యూజ్.

కళ్ళిప్పి చూడలేను నీవులేని శూన్యాన్ని.

ఎంత ఎదురయినా పోను కందామన్నా స్వప్నాన్ని!

'ఏమిటీ గుండెకింద వెత?!' అశాంతిగా అనుకోసాగాడు.

'హొరేయ్ ఫూల్ ప్రేమంటే ఇదేరా?' 'ఇదా?!'

అతని అనుభవ ప్రకారం

ఆడది అందటం చాలా తేలిక.

ఆమె హృదయం అందటం ఎంత కష్టమో ఇప్పుడర్థమౌతోంది.

కళ్ళల్లో తడిని వేలి అంచుపై చూసుకుంటూ అనుకున్నాడు.

'ప్రేయురాలి మనసు ఇంత కఠినమా' అని.

బ్లడ్ కాన్సర్‌లానే విషాద ప్రేమకూడా.

అది శరీరాన్ని క్షీణింప చేస్తుంది. ఇది మనసును పట్టి పీడిస్తుంది.

బాలూ రూపంలో చాలా మార్పు వచ్చేసింది.

గడ్డం మాసింది. కళ్ళు నీరసంగా బాగా లోతుకుపోయాయి. బరువు పూర్తిగా తగ్గి పోయాడేమో మాసిపోయిన లాల్చీ పైజమా వొదులుగా కన్పిస్తున్నాయి. దానికి తోడు నిర్లక్ష్యంగా వదిలేసిన క్రాఫ్ ముఖం మీద కొచ్చి పడ్తోంది.

ఇంతెందుకూ

టోటల్‌గా దేవదాసులో నాగేశ్వరరావు గెటప్ కొచ్చేశాడు.

'చెలీ నా మనసులో కాంతినంతా దోచుకుని నా కళ్ళల్లో చీకటిని నింపి పోతావా?! ఎంత నిర్దయురాలివి నువ్?' లోలోనే వగచే వాడు.

అదే దారి అదే స్పాట్ అదే నిరీక్షణ. కేవలం ఆమెను చూడ్డం కోసమే నిశ్శబ్దంగా నిలబడి ఆరాధనగా చూసేవాడు. ఆమె కనుమరుగవ్వగానే అంతే నిశ్శబ్దంగా కదిలిపోయేవాడు. ఆ వొక్క క్షణం కోసమే ఆ వొక్క రోజు బతికేవాడు.

సరిగ్గా అప్పుడే ఆమెలో చలనం పుట్టింది.

ప్రేమలో (నట) మగాడికి తొందరెక్కువ. ఆడదానికి ఆలోచన ఎక్కువ.

'అతని ఆలోచన' కాస్తా 'అతనే ఆలోచనగా' మారిపోయిందామెకి.

అరడుగుల ఆ అందగాడు ఎదురయి 'తుమ్హారా ప్యార్ చాహియే ముఝె జీనేకేలియే' అని అర్థిస్తున్నట్టు కన్పడేవాడు.

మాన్లీగా కన్పడే అతను అందమైన కుడిచేతిని ఎడమ గుండెకాన్చి 'హమనె తుఝుకో ప్యార్ కియాహై జిత్‌నా కౌన్ కరేగా ఇత్‌నా' అంటూ విషాదంగా పాడుతున్నట్టే తోచేవాడు.

కంటి రెప్పలు మూస్తే చాలు

చీకట్లో కలిసిపోతూ సముద్రంలో మునిగిపోతూ కన్పించేవాడు. 'కెవ్వున' కేకతో లేచి కూర్చునేది.

ఆమె కంటి పాపలో అతను కదలాడేవాడు.

ఎక్స్‌ప్రెషన్‌లేని కళ్ళు, వెలిసిపోయిన నవ్వు, చిగాలుగా వేయి పర్వతాల భారాన్ని మోస్తున్న వాడిలా వేసే అడుగు ఆమెకి అప్రయత్నంగా కన్నీళ్ళొచ్చాయి. ఆ వెంటే మోకాళ్ళలో ముఖం చేర్చి వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

తన బుద్ధితక్కువ తనానికి నిందించుకుంటోంది.

అతని నిజమయిన ప్రేమని గుర్తించనందుకు కుమిలి

**నిజంగా సిగ్గుగానే వుందతనికి. చాలా రెడ్‌హేండెడ్‌గా అందులో— (దీపికకి).. గిల్టీగా, తలొంపులుగా వుంది. అదోరకమైన నెర్వస్‌నెస్‌తో నిలువునా వొణికిపోతున్నాడు. పశ్చాత్తాపంతో తలపైకెత్త లేకపోతున్నాడు—**



పోతోంది.

'బాబీ'లో రిషికపూర్‌కు ఎదురు పరుగెట్టిన డింపుల్‌లా వేగంగా పరుగెత్తికెళ్ళాలనుంది.

ముద్దు కొరబడేలా ఏడ్చేస్తూ 'బాలా ఐయ్ లవ్ యూ' అని చెప్పేయాలన్నంత ఉద్వేగంగా వుందామెకు.

ఒకదానికి పంపిస్తే .అదింక పరదే!

ఇంత డ్రామా జరిగితేనే కాని ఆమె మనసు ఏరిగేదాన్నిస్తుంది!

అసలు ఏ డ్రామాలు తెలీని అమాయక మగాడి జీవితంలో సగం డ్రామా ఆడేది, ఆడించేది ఆడదే!

ఆ పగలు

యూనివర్శిటీ రోడ్ పక్కగా చెట్టు కాసుకుని నిలబడ్డ అతన్ని చూసి దగ్గరకొచ్చింది.

బాలా బిత్తరపోయాడు.

బాపూ బొమ్మలా ఎదురుగా తలొంచుకుని కళ్ళెత్తి చూసింది క్షమించమన్నట్టు.

స్టన్నయిపోయాడు 'వా....వ్' దిగ్భ్రాంతితో మాటే రావటం లేదు.

ఆమె 'విశ్వనాథ్' హీరోయిన్‌లా శాంతంగా నవ్వి మెల్లగా అతని కుడిచేతిని చేతుల్లోకి తీసుకుని చప్పుడు చేయకుండా పెదాలతో స్పృశించింది.

అంతేమాత్రం ఆశించని ఆనందం ఇలా సడెన్‌గా ఎక్కేసరికి అతడొక్కసారిగా అదోలా అయిపోసాగాడు.

రానే ఆకాశం, సముద్రం, పర్వత శిఖరం.

తానే అనంతం, సంగీతం, సమస్తం అన్నట్టు అతని గుండెల్లో వెయ్యి సితార వాయిద్యాలు కోటి ఖరహర ప్రియ రాగాల నాలాపిస్తూ స్టీరియో టైప్‌లో రీ సౌండవుతూ విన్పిస్తూంటే

అప్పుడే చలనం వచ్చి తన వునికిని తాను గుర్తించి చైతన్య పూరితుడై వుత్సాహ భరితుడై కలకాని నిజాన్ని ఎదుట దీపికని చూస్తూ వుప్పొంగి పోతున్నాడు.

కొత్త జన్మెత్తిన్నట్టు ఏమిటీ సంబరం!!

నిజమే

స్త్రీ తన జన్మ సార్థకత కోసం మగాడికి జన్మనిస్తుంది కానీ మగాడికి అసలు కొత్త జన్మనిచ్చేది ప్రేమించిన ఆడదే!

అందుకే అతనికి పట్టలేని పిచ్చి ఆనందంతో నవ్వొస్తుంది. పిచ్చాడిలా నవ్వటం మొదలెట్టాడు. తూలుతూ నవ్వుతున్నాడు.

కంగారు పడ్తోంది దీపిక.

పడిపోతూంటే వృక్ష కాండ మీద ఎడం చేతినాన్చి తనని తాను ఆపుకుంటూ ఇంకా ఇంకా బిగ్గరగా నవ్వసాగాడు.

ఆమె బెదిరిపోతోంది.

యూనివర్శిటీ, ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ మెల్లమెల్లగా గుమికూడసాగారు.

గాలిలో అలలుగా రింగవుతూ విన్పిస్తూంటే ముందుకెళ్ళిపోతున్న వాళ్ళు కూడా పరుగెత్తుతూ వచ్చి అక్కడికి చేరిపోతున్నారు.

రష్.. రష్... రష్...

కలకలం ఏమైందీ? ఎందుకో నవ్వుతున్నాడు. అదే ఎందుకు పక్కనామెక్కూడ తెలీదట

అదే

'బాలూ ' నొకతను కుదిపి పట్టుకుని అడిగాడు

వాట్ హేపెండ్ వాట్ హేపెండ్ అయ్ సే'

బాలు పక్కున నవ్వాపి చాలా సీరియస్‌గా దీపికను చేత్తో చూపిస్తూ చెప్పాడు. 'షి' ఆగాగి చెప్తూ పూర్తిచేశాడు "షి షి లవ్స్ మీ యూరో ఎట్ లాస్ట్ ... ఎట్ లాస్ట్ ఆయ్ వన్ హెర్ "

ఒక్కసారిగా ఘొల్లుమని నవ్వారందరూ.

అతన్ని అమాంతం భుజాల్నెక్కించుకున్నారెవరో.

అంతా చప్పట్ల మయం. ఆ ప్రదేశమంతా క్షణంలో కోలాహలంగా మారిపోయింది.

ఆడ పిల్లలమని మర్చిపోయి ఈలలేస్తున్నారు కొందరాడ పిల్లలు. ఇవేం చేతకాని కొందరు అభినందనగా, ప్రశంసగా, ఆరాధనగా అతని వైపు చూస్తున్నారు.

ఎటొచ్చి సిగ్గుతో తలొంచేసుకుంది దీపికే.

ఆ పరిస్థితి చాలా డెలికేసీగా వుంది.

ఆ తర్వాత బాలూని బాగా చివాట్లేసింది.

ఎందుకంటే మర్నాటి పేపర్‌లో ఇదో మ్యాప్ అయిటమ్‌గా పబ్లిష్ అయింది.

* * *

హాస్టల్ బిల్డింగ్ ముందు యెజ్డీ ఆగింది.

"తుమ్హారా దీవానా ఆగయ్ దేఖో" రూమ్మేట్ ఇందిర చెప్పింది నవ్వుతూ.

"హుష్ " రహస్యంగా చెప్పింది దీపిక "మధ్యాహ్నం టెలిగ్రాం వస్తే విజయవాడ వెళ్ళానని చెప్పు. ప్లీజ్ చిన్న ప్లే అంతే'

"ప్లే నా ఎందుకు?"

"వూరికేనే నువ్వెళ్ళు తల్లివి కదూ " బతిమాలుకుంది.

మరోసారి హారన్‌కి

ఇందిర బాల్కనీలోకొచ్చి చెప్పింది దీపిక చెప్పమన్నట్టే.

"ఓహ్ " పిడికిళ్ళతో హేండిల్స్ మీద గుద్దాడు అసహనంతో. "చెప్పకుండా ఎలా వెళ్ళింది" కోపంగా అని మళ్ళీ చెప్పాడు "సారీ వస్తే నా ఫ్లాట్‌కి రమ్మని చెప్పండి " విసురుగా 'కిక్' ఇచ్చి ముందుకెళ్ళాడు. క్షణం ఆగాడు సంశయంగా. ఎదురుగా వస్తున్న స్లీవ్‌లెస్ సుందర్ని చూస్తూండిపోయాడు. బాక్ వచ్చి అడిగాడు "ఎప్పుడొస్తానంది దీపిక?"

"తెలీదు మీకు లెటర్ రాయొచ్చు" నోటికొచ్చిన అబద్ధం చెప్పేసింది.

క్షణంలో రివర్సయి వెళ్ళిపోయాడు.

## బిల్లు

"మాది చాలా పెద్దాసుపత్రి. మాదగ్గర బిల్లు చూస్తే• ఎలాంటి వారైనా కళ్ళు తిరిగి పడి పోవాల్సిందే" అన్నాడు కాంపౌండర్‌గా పన్జేస్తున్న సత్యం.

"ఓస్. అంతేనా? మా బార్‌లో అయితే బిల్లు చూడకుండానే కళ్ళు తిరిగిపడిపోతారు" చెప్పాడు బేరర్‌గా పన్చేస్తున్న శివం.

—కె.వెంకటరామ అక్కయ్య
(కంకిపాడు)

ఫక్కున నవ్వింది లోపల్నుంచి దీపిక.

"బర్త్‌డే పూట్లా ఎందుకే ఫూల్ చేశావ్?"

"గిఫ్ట్ ఇద్దామని" హెయిర్ బ్రష్ చేసుకుంటూ అంది.

ఆ తర్వాత ప్లాన్ తలబోసుకుంటోంది.

తను రానని బాధపడ్తూ కూర్చుంటాడు.

సడన్‌గా వెళ్ళి సర్‌ప్రయిజ్ చేస్తుంది.

పట్టలేని ఆనందంతో ఎప్పటిలానే అతను చేతులు జాపుతాడు.

ఈ సారి అతన్ని డిజప్పాయింట్ చేయదు.

నిరాశగా చేతుల్ని వెనక్కి తీసుకునే అవకాశం తనివ్వదు.

బలంగా వదుంచి మట్టేస్తూ అతనూ

మైమరపుతో గుండెల్ని హత్తుకుపోతూ తను

అతని ముందు తను నొక పిట్టలా వుంటుంది.

అతని భుజాల వరకూడా రాదు.

చెవి మెలేయాలన్పిస్తే కొంచెం పైకి గెంతి పట్టుకునేది.

'నువ్వందవు. నే పెళ్ళి చేసుకోను బాబూ' అంటే

'జిస్‌కా బీవి చోటీ ఉస్‌కా భీ బడానామ్ హై' అంటూ టీజ్ చేసే వాడుగా

ఇవాళ మాదిరి

ముని వేళ్ళపై అతన్నందుకుని ఎదమించి పైకెగబ్రాకి గడ్డం మీంచి పెదాలంచులకు"

ఆ తర్వాతది ఆమె వూహించుకునే లోపే సిగ్గొచ్చేసింది.

'అదే తన గిఫ్ట్'

సాయంత్రం దాటటం కోసం ఎదురు చూస్తోంది.

* * *

టేబుల్ ముందు కూర్చుని 'ఇన్ మెమోరియం' చదూకుంటున్న ఇందిర విసురుపాటు అడుగుల చప్పుడుకు వులిక్కిపడి వెనక్కి చూసింది.

ఎవరో వెంటాడుతున్న దానిలా దీపిక ! లోపలకు వస్తూనే ఫ్లవర్ బొకేను విసురి పుచ్చి మూలక్కొట్టింది. మనిషంతా ఆగ్రహంతో వూగిపోతోంది.

కళ్ళలో ఎరుపు నిప్పులా మండుతూ కన్పిస్తోంది.

పట్టలేని ఆవేశం చేతనో ఏమో పెదాలు వన్లగా

## సినిమా

N. Ravi Shankar





**భయం**

"నాకు ఆడవాళ్ళంటే వచ్చేభయం. అందుకే పెళ్ళి చేసుకోవటంలేదు!" అన్నాడు రేవంత్.

"అనుభవంతో చెప్తున్నాను. పెళ్ళి చేసుకుంటే ఆడవాళ్ళందర్నీ చూసిభయపడనవసరంలేదు. నీ భార్యను చూసి భయపడ్తే చాలు?" సలహా ఇచ్చాడు శ్రీకాంత్.

—జోకర్ (హైదరాబాద్)

పొంగుకుతున్నాయి.

క్షణంలో పదిసార్లు గుప్పిళ్ళు బిగించి వదుల్తోంది. దీపికని అదే చూడటం ఆ అవతారంలో.

ఇంతలో

సుడిగాలిలా వచ్చి ఠక్కున ఆగిపోయాడు బాలా.

అతని ఉఛ్వాస నిశ్వాసలు స్పష్టంగా వినిపిస్తున్నాయి నిశ్శబ్దంలో.

విన్నగా రొప్పుతున్నాడు. కంగారుగా కనిపిస్తున్నాడు. తెల్లటి షర్ట్ మీద బటన్స్ దగ్గర ఎర్రటి లిప్‌స్టిక్ ముద్రలున్నాయి.

చెంప మీద కాటుక చారలు...

అప్పుడు కూడా అర్థం కాలేదు ఇందిరకు.

అవి రెండూ దీపిక వాడదు. 'మరి?'

ఛటుక్కున స్ఫురించిన దానిలా నిశ్శబ్దంగా అక్కడ్నుంచి తప్పుకుంది.

దీపిక అతనంటే అసహ్యంతో మండిపోతోంది.

మనసంతా అవమానాగ్ని దహించేస్తోంది.

ఆమె కళ్ళ ముందు అదే దృశ్యం పదే పదే రివయిండ్ అయి మళ్ళీ మళ్ళీ కన్పిస్తోంది

పిచ్చంగా మేగీ అతన్ని చుట్టుకుపోయింది. నడుంని బిగించి గుండెకు హత్తుకుంటూ అతను ఛీ'

"దీపూ ...." గొంతు పెగుల్చుకుని చెప్పాడు "ఎన్నాళ్ళగానో మేగీ వెంట పడ్తోంది... కావాలని ... కాదన్లేక "

ఛీత్కారంగా అంది "సిగ్గేయటంలా? సమర్థించుకోడానికి?"

నిజంగా సిగ్గుగానే వుందతనికి చాలా రెడ్ హాండెడ్‌గా పట్టుబడి పోయాడేమో అందులో (దీపికకి)...

గిల్టీగా తలొంపులుగా వుంది. అదోరకమైన నెర్వస్‌నెస్‌తో నిలువునా వొణికిపోతున్నాడు. పశ్చాత్తాపంతో తల పైకెత్తలేక పోతున్నాడు. "దీపూ ఐ... అయామ్ టెర్రిబ్లీ సారి " తెలుగులో నిజాయితీగా అర్థించాడు. "క్షమించు దీపూ క్షమించు"

"నో... ఓ ..." రుద్రకాళిలా అరిచి చెప్పింది.

"క్షమించడమా జన్మలో నీ ముఖం చూడను"

ఆమె గుండెల్లోంచి చిమ్ముతున్న తిరస్కారాన్ని తట్టుకోలేని వాడిలా తల అడ్డంగా వూపాడు. అదే ఆమె నిర్ణయం అయితే కుప్ప కూలిపోయేలా వున్నాడు. ఆమె అన్నదే అక్షరాలా నిజమయితే నేల రాలిపోతాడు దుఃఖంగా అన్నాడు—

"దీపూ అయ్ అయ్ కాన్ట్‌లివ్ విథవుట్ యూ"

"బట్ అయ్ కాన్ట్ బేర్ లైఫ్ విత్ యూ మిస్టర్ బాలసుబ్రహ్మణ్యం. గెట్ లాస్ట్ అయ్‌సే గెటవుట్—" వేలిని జాపి గుమ్మం వైపు చూపిస్తూ చెప్పింది.

తాత్కాలికమైన ఆవేశం కాదది. అది కఠిన నిర్ణయం. శిలా శాసనం. ఆమె వ్యక్తిత్వం అతనికి బాగా తెలుసు. ఆమె నో వజ్రమని ప్రేమించాడు. ఇలా గుండెను కోస్తుందని కలనయినా అనుకోలేదు. మాట్లాడే సాహసం చేయలేదు. సమస్తం కోల్పోయిన ప్రేమ సామ్రాజ్యాధికారిలా నిశ్శబ్దంగా రోదిస్తూ నిష్క్రమించాడు చీకట్లోకి. ఆడదాన్ని ఏడ్పించటమేకాదు ఆడదాని కోసం ఏడ్వటం కూడా వచ్చు మగాడికి. .

* * *

"ఎంత పొరబాటు చేశావ్ దీపూ?"

"అవును. వంచకుడ్ని ప్రేమించి పొరబాటే చేశా"

"తొందరపడ్డావేమో ఆలోచించావా?"

"ఆలశ్యం చేశానని బాధ పడ్తున్నా?"

బరువుగా నిట్టూర్చి అనునయంగా చెప్పింది ఇందిర.

"మగాడ్ని ప్రేమించడంతోబాటు అతని వ్యక్తిత్వాన్ని కూడా రెట్టింపుగా ప్రేమించాలి. అప్పుడే ప్రేమ సక్సెస్ అవుతుంది. అయిదేళ్ళ ప్రేమని అయిదు నిమిషాల్లో కాలదన్నేశావ్?"

'అన్నాళ్ళ నమ్మకాన్ని పునాది రాయిగా ప్రేమ సౌధాన్ని నిర్మించుకున్నా. కానీ అతడేం చేశాడో తెల్సా? మోసం చేసి మోసంతో కూలదోశాడు "

ఆమె గుండె గొల్లు మంది.

"అయిందేదో అయిపోయింది. పోనీ క్షమించి..."

"నో నా గొంతులో ప్రాణం వుండగా జరగదది"

"అతన్లో మంచి గుణాలు చూసి ప్రేమించావ్. అలాగే అతని బలహీనతలను అర్థం చేసుకుని ప్రేమను నిలుపుకో "

"ఫో ?!"

"ప్రేమ మనిషి బలహీనత అంటే ఒప్పుకుంటా. కానీ బలహీనమయిన ప్రేమను నే సహించి భరించను" ఖచ్చితంగా చెప్పేసింది.

"ఇక దీపూ మనసు మార్చుకోదు. అయిపోయింది గాఢంగా నిట్టూర్చి అడిగింది ఇందిర— "ఏం చేయాలనుకుంటున్నావ్?"

క్షణం తర్వాత చాలా ప్రశాంతంగా చెప్పింది దీపిక— "మా వాళ్లెలా చెప్తే అలా "

దీర్ఘంగా భావరహితంగా అలా చూస్తుండి పోయింది ఇందిర.

* * *

సాదీ స్టీల్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఇందిరను ఇంటర్‌వ్యూ చేస్తున్నాడు. చాలా పర్సనల్‌గా

ఏసి ఛాంబర్ డిమ్ లైట్‌లో అతన్ని చూసింది.

'శరత్‌బాబులా అందంగా హుందాగా వున్నాడు' అనుకుంది మనసులో.

ఆమె నుంచునే వుంది. అందుకే అన్నాడు. "మీరు కూర్చుంటే బేస్తా" నర్మగర్భంగా నవ్వినట్టు అన్పించింది. అంతేకాదు ఏదో 'మీనింగ్' విన్పిస్తోంది.

అయినా థాంక్స్ చెప్పి కూర్చుంది.

"యువర్ నేమ్ ప్లీజ్?"

అలవాటయిన పాటే వెంట వెంటే చెప్పడం మొదలెట్టింది.

"ఇందిర డి. ఎమ్మే సోషియాలజీ. ఆంధ్రా యూనివర్శిటీ వైజాగ్. చాలా ఎవార్డ్స్ వచ్చాయి. మెరిట్ సర్టిఫికెట్స్ కూడా వున్నాయి. బిఎ గోల్డ్ మెడలిస్ట్‌ని. నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ కూడా పొందా " ఆగింది.

కోవా రంగు జాకెట్ గుండెల వైపే చూస్తూ కొరగా

అన్నాడు "అడగకుండానే అన్నీ ఇచ్చేసే అలవాటయిందన్న మాట?"


నివ్వున తలెత్తి చూసింది.

"ఇట్స్ వైస్ సిద్ధాంత శిరోమణి రాసిందెవరు?"

"మాథమెటీషియన్ ఆస్ట్రోనమర్ భాస్కరాచార్య"

"సామెట్ గోల్డ్‌స్మిత్ రాసిన పాపులర్ ప్లే

తప్పుతుంది



ఏమిటి?''

''షి స్టూప్స్ టు కాంకర్''

''గుడ్ 'హి సెడ్ లయ్ లైక్యూ'' ఇన్ డైరెక్ట్‌లో చెప్పండి''

ఠక్కున చెప్పింది

''హి సెడ్ హి లైక్స్ హెర్''

క్షణంలో అతని బుద్ధి తిరిగి గంతులేయడం మొదలు పెట్టింది.

తమాషాగా భుజాలెగరేసి అడిగాడు 'హెర్' అనే ఎందుకనుకుంటున్నారు?

''వారేయ్ ఎగ్జిక్యూటివ్ ఫూల్ ఈ ప్రపంచంలో పరమస్వార్థ పూరితమైన ప్రాణి అంటూ వుంటే అది మగాడే వాడికి సుఖం! సంతృప్తి ఇవ్వగల్గేది సృష్టిలో ఆడదొక్కటే వాటిని దోచుకోటం కోసం ముందుగా ఆడదానితో వో మగ వెధవ అనే వాక్యమే 'లయ్ లైక్ యూ' అని చెప్పాలనేంత ఆవేశం తన్నుకొచ్చింది. అయినా తనని తాను కంట్రోల్ చేసుకుంది.

''చెప్తే నాలెడ్జ్ వుండదనుకుంటావని భయమా?'' కొంటెగా నవ్వి అన్నాడు.

కొంచెం కొంచెం అర్థమవుతున్నాడు.

మళ్ళీ ఆ యంగ్ చాప్ అడిగాడు.

''ఎక్స్‌క్లూజివ్‌లో మనిమిద్దరం వున్నామో లేమో చెప్తారా?''

ఆన్సర్ ఆమెకి తెల్సు. కాని అతని 'వ్యూ' వేరే కాబట్టి జవాబు చెప్పలేదు.

''ఓ. కే యాపిల్‌కి ఈవ్‌కి గల దగ్గర సంబంధం తెల్సా?'' నాలికతో పెదాలపై రాసుకుంటూ అడిగాడు.

'ఇది ఇంటర్‌వ్యూ కాదు. ఇన్నర్ వ్యూ' మండెత్తిపోయింది. తారాజువ్వలా లేచి టేబుల్ మీది సర్టిఫికెట్స్‌ను తీసుకుంటూ చెప్పింది చాలా కూల్‌గా ''మితి మీరిన మగాడి మాటలకు ఆడదానికి కుడికాలి చెప్పుకు చాలా అవినాభావ సంబంధం వుంది. చెప్పమంటారా?''

వెంటనే గభాల్న నవ్వాడు. చెయిర్లో విలాసంగా వో రౌండ్ తిరిగి ఆగి చెప్పాడు ''ఎగ్జాట్లీ లయ్ లైక్ దిస్ టైప్ ఆఫ్ లేడీస్ లయిక్ యూ యసెస్ ఇఫ్ యూ ఆర్ ఇంట్రెస్టెడ్ టెల్మీ లయ్ లయ్ విల్ టు కాస్టర్... ఊ... ఎవ్విరీతింగ్'' నిలువునా కోరిగ్గా చూస్తూ చెప్పాడు.

వాడి జుట్టుని పట్టుకుని వీధిలోకి లాక్కెళ్దామనేంత వుద్రేక పడిపోయింది.

కానేం చెయలేదు.

ఆశగా చూస్తున్న ఎగ్జిక్యూటివ్ వైపు ''ఛీ నిన్ను కాదు నాలాంటి ఆడవాళ్ళను వేధిస్తున్న నీకు జన్మ నిచ్చిన నీ తల్లి అంటే నాకు పరమ అసహ్యంగా వుంది. థూ'' వెనక్కి చూడకుండా మెరుపులా బయటకొచ్చి పడింది.

అర్థం చేసుకుంటే అది చిన్న తిట్టేం కాదు.

మైండంతా బ్లాంక్‌గా వుంది. తన ఉద్యోగ అవసరం మీద ఆడజన్మ మీద అసలు తన మీద తనకే జాలిగా బాధగా వుందామెకు. ఆలోచనగా బస్టాప్‌లో నిలబడిపోయింది. తన ముందు కారాగటాన్నికూడా గమనించలేదు. 'ఇందూ' అనే పిలుపుకు వులిక్కిపడి చూసింది. నవ్వుతూ డోర్ తెరిచింది దీపిక.

* * *

హాల్లో సోఫాలో కూర్చుంటూ అడిగింది దీపిక ''ఎలా వుంది ఇల్లు?''

''ఇల్లా ? పాలెస్‌లా వుంటేనూ '' అభినందించింది.

గర్వంగా నవ్వి చెప్పింది ''ఇదంతా మా ఆయన కలల. నేనొచ్చి నిజం చేశానని ఎంత ఇదనుకున్నావ్??'

ఇందిర ఆశ్చర్య పోతూ ఆమె వైపే చూస్తోంది.

దీపిక వాళ్ళొచ్చి నిస నిసాలాడ్తోంది. హుషారుగా ఉత్సాహంగా కన్పిస్తోంది.


అయిదేళ్ళ కిందటి వేదనలు, బాధలు కావు కదా వాటి తాలూకు ఛాయలు కూడా కన్పించటం లేదు.

అప్పటి దీపిక ఏమనేది? ''ఇందూ ప్రేమంటే ఏమిటో తెల్సా? ప్రేమంటే బాలూ' అంటూ నవ్వే దీపిక,

'ఇందూ నే కోరితే ప్రపంచాన్నంతా నా కాళ్ళ ముందుంచుతానన్నాడు బాలూ. నేనేమన్నానో తెల్సా? నీకు ప్రపంచమంతా నాలోనే చూపిస్తానన్నా' మైమరుపుగా చెప్పే దీపిక.

## మనసు

N. Ravi Shankar






## బాధ

''నీ భార్య నిన్ను వదిలేస్తే ఆ బాధను మర్చిపోవటానికి తాగుతావా?'' అడిగాడు శ్రీకాంత్.

''తాగను'' ఖచ్చితంగా చెప్పాడు రేవంత్.

''అదేం తాగటానికి నీ దగ్గర డబ్బు బాగానే వుందిగా?''

''కానీ మా ఆవిడ వదిలేస్తే నాకు బాధ లేదుగా'' బదులిచ్చాడు రేవంత్.

—జోకర్ (హైదరాబాద్)

'బాలూ మేరా దీవానా' అంటూ కెమిస్ట్రీ రికార్డ్స్ లో పిచ్చిగా రాసుకునే దీపిక.

'హమ్ తుమ్‌సే ప్యార్ కిత్‌నా యే హమ్ నహీ జాన్‌తే మగర్ జీ నహీ సక్‌తే తుమ్హారే బినా' అర్ధరాత్రిళ్ళు రివయిండ్ చేసుకుని వింటూ నిద్రపోయే దీపిక.

'నేను లేకపోతే బాలూ బ్రతకలేనంటాడు నే నో అతను లేకపోతే నేయినతే బ్రతకటం కాదు చచ్చిపోతాను' బేలగా ఏడ్చేసే దీపిక

? ఇప్పుడో ఇప్పుడేమంటోందని? మా ఆయన, ఆ ఇల్లు, మా పిల్లలు, మా భవిష్యత్తూ

ఛట్

'అసనమ్మకమైనది అవిశ్చలమైనది అంటూ ఏదయినా ప్రపంచంలో ఉంటే అది నిస్సంకోచంగా ఆడదే!' తన స్టేట్‌మెంట్‌కు తనకే నవ్వొచ్చినట్టు అనుభవజ్ఞురాలిలా నవ్వుకుంది.

''చెప్తే నేనూ నవ్వుతాను కదా?''

''ఏం లేదు''

నా పెళ్ళికి నువ్ రాలేదు కదూ? ఇదిగో ఆల్బం చూస్తూండు గరం గరమ్ టీ తెచ్చేస్తా''

అందుకుని యధాలాపంగా పేజీలు తిప్పుతున్న ఇందిర పిడేల్మని కొట్టినట్టు దిమ్మ దిరిగిన దానిలా ఆ ఫోటో వంకే చూస్తోంది. 'ఏమిటి ఈ ఎగ్జిక్యూటివ్ గాడు దీని మొగుడా?'' నమ్మలేకుండా వుంది. నిలువు గుడ్లు పడిపోయాయ్

''ఏమిటే అలా చూస్తున్నావ్ మా ఆయన్నేనా?''

''కాదు. మీ ఆయన్ని కట్టుకున్న నిన్ను ''

''నాకేమైందని?''

''నీకేం కాలేదు. కానీ నీ మొగుడి గురించి నీకన్నీ తెల్సా?''



### సహకారం

సుఖజీవితం గురించి ఉపన్యసిస్తున్నాడు రేవంత్.

"వివాహ జీవితం స్వర్గమయం కావటానికి భార్యాభర్తలిద్దరూ ఒకరికొకరు సహకరించుకోవాలి! కానీ జీవితం నరకం కావటానికి ఒకరి సహకారం చాలు!"

జోకర్ (హైదరాబాద్)

"తెల్సుకోటానికి ఇంకేమయినా వుంటేగా?"

"వుంది చాలా వుంది" ఇందిర్లో ఆవేశం పొంగుకొచ్చింది. "మీ ఆయన వొట్టి వుమనైజర్. అమ్మాయిల పిచ్చివాడు.

వేకెన్సీస్ లేకున్నా పేపర్లలో యాడ్స్ ఇప్పించేదెందుకో తెల్సా? లేడస్ ప్రెఫరబుల్ అంటూ నోట్ ఇచ్చేది ఎందుకో తెల్సా? ఎక్స్‌క్లూజివ్ ఇంటర్‌వ్యూ పేరుతో అమ్మాయిలను డబుల్ మీనింగ్ కొశ్చన్స్ వేసి వేధించటం తెల్సా నీకు లొంగని ఆడదానికి జాబ్ ఎరేయటం, అందాకా వుద్యోగం ఇవ్వక ఏగనామం పెట్టడం తెల్సా? ఇవన్నీ తెల్సా?"

దీపిక కొంచెం సేపు తర్వాత కూల్‌గా చెప్పింది.

"నాకు తెల్సిన వాటిలో నువ్ చెప్పింది వెయ్యో వంతు మాత్రమే"

తెల్లబోయింది ఇందిర "తె.. లు.. సా? బంహీనతలు భరించలేనంటూ బాలూనొదిలేసిన నువ్వు... వుమనైజర్ భర్తని ఎలా సహిస్తున్నావ్ ఎందుకు కలిసి బతుకుతున్నావ్?"

"ఎందుకంటే నా భర్తని ప్రేమించటం లేదు కనుక "

జాలిగా నవ్వి అంది "అబద్ధాలాడటం ఆత్మవంచన చేసుకోటం కూడా నేర్చుకున్నావన్నమాట"

"కాదూ కాదూ" హఠాత్తుగా అరిచి చెప్పింది దీపిక." నా భర్తను ద్వేషించను. బాలూని క్షమించను. కారణం వొకటే బాలూని నే ప్రేమించా. యస్ యుసయి లవ్డ్ హిమ్ అయ్ ట్రస్టెడ్ హిమ్" హిస్టీరిక్‌గా అని ఏడుస్తూ చేతుల్లో ముఖం దాచుకుంది.

ఇందిర ఆవేశం చప్పున చల్లారి పోయింది.

అనవసరంగా బాధ పెట్టినందుకు బాధేసింది కూడా. అయినా దీపికని వోదార్చాలని పించలేదామెకు.

ఆమె ఉద్దేశ్యంలో

కష్టాల్లో ఏడ్చేవారికే వోదార్పు అవసరంకానీ ఏడుపులో కష్టాన్ని తీర్చుకుంటున్న వారికి కాదు.

అందుకే ఆమె నిశ్శబ్దంగా అక్కడ్నుంచి కదిలింది.


అర్థం కాని దీపికను తలచుకుంటూ నడుస్తోంది.

ఔనూ దీపిక బాలూని ఇంకా ప్రేమిస్తోందా?

ఏమో?

ఫట్ వాటీజ్ లవ్?

డిఫెనేషన్ ఇవ్వలేని నవ్వొకటి నవ్వుకుంది. *



## టీవీ వీడియో ఆంధ్రభూమి
# టాలెంట్ బాంక్

సినిమాతో పోటీపడుతున్న టీవీ వీడియో కార్యక్రమాల నిర్మాణం దృష్టిలో వుంచుకుని నటీనటులకు సంబంధించిన 'టాలెంట్ బాంక్' ప్రారంభిస్తున్నామని తెలియజెయ్యడానికి సంతోషిస్తున్నాము.

ఔత్సాహిక కళాకారులకు ఈ టాలెంట్ బాంక్ ఒక వరం! టీవీ వీడియో కార్యక్రమాలలో నటించడానికి ఆసక్తిగల కళాకారులు ఈ క్రింది కూపన్ పూర్తిచేసి కట్‌చేసి పంపిస్తే ఫోటో, క్లుప్తంగా వివరాలు ప్రచురిస్తాం. అంతేకాకుండా, నిర్మాతలకు అవసరమైతే ఆర్టిస్టుల వివరాలు అందజేస్తాము. ఈ విధంగా మీ మీ టాలెంటును ప్రదర్శించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ సదవకాశాన్ని నటీనటులు సద్వినియోగం చేసుకోవాలని మనవి.

పేరు ------------------------------------

వయసు ------------------------------------

ఎత్తు ------------------------------------

బరువు ------------------------------------

క్వాలిఫికేషన్స్ ------------------------------------

అనుభవం (వుంటే) ------------------------------------

------------------------------------

------------------------------------

అడ్రసు ------------------------------------

------------------------------------

------------------------------------

------------------------------------

------------------------------------

మీ నియమ నిబంధనలకు కట్టుబడి మీనుంచి కానీ, మీద్వారాగానీ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

సంతకం

* ఈ కూపన్‌తో పాటు నా పాస్‌పోర్టు సైజు ఫోటో జత చేస్తున్నాను.